
## ఉత్తమ విద్యార్థికి BRS నాయకుల సన్మానం



**దశ, పినపాక:** పినపాక మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం గ్రామానికి చెందిన గుండు సురేష్, శిరీష దంపతుల కుమార్తె గుండు పవిత్ర ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ సెకండియర్ ఫలితాల్లో MPC విభాగంలో 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించింది. మంగళవారం BRS మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పవిత్రను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బూర రమేష్, మండల నాయకులు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, ముక్కు నాసర్ రెడ్డి, కోటపాటి సుబ్బారెడ్డి, వార్డ్ మెంబర్ పాపాల అలేఖ్య, ఎన్నంపల్లి సత్యనారాయణ, పోతునూరి సంతోష్, యక్కంటి అంకిరెడ్డి, శ్యామల వెంకటరెడ్డి, కంది సుధాకర్‌రెడ్డి, జక్కం నాగయ్య, పాపాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వహించాలి

❖ *జిల్లా పంచాయితీ అధికారి సుధీర్ కుమార్*



**దశ, పినపాక:** గ్రామపంచాయతీలలో సెక్రటరీలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) సుధీర్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన పినపాక మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఏడూళ్ల బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో రమాదేవి అనే మహిళ తన దుకాణం విషయంలో నష్టపోయానని చేసిన ఫిర్యాదుపై విచారణ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సీతంపేట, భూపాలపట్నం గ్రామపంచాయతీలను పరిశీలించి, అభివృద్ధి పనులు, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు ఖాజా హుస్సేన్, తరుణ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించిన తాహసిల్దార్ అద్దంకి నరేష్



**దశ, మణుగూరు:** ప్రజా పాలన, ప్రజా ప్రణాళిక లో భాగంగా మణుగూరులో తెలంగాణ గిరిజన రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను మంగళవారం మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్‌సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజనాలు తదితర అంశాలపై వివరాలు అడిగి తనిఖీలు నిర్వహించారు. అనంతరం వంటగదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## సన్‌రేస్ హై స్కూల్‌లో ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు

**దశ, పెద్ద అంబర్ పేట :** పెద్ద అంబర్ పేటలోని సన్‌రేస్ హై స్కూల్ ప్రాంగణంలో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే "సన్ బీమ్స్ 2026" కార్యక్రమం అత్యంత ఆనందంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. చిన్నారుల విద్యాప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ విభాగం ప్రభుత్వ న్యాయవాది కే. మణి దీపికా హాజరయ్యారు.




ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలకు బోధించడం అనేది ఉన్నత తరగతుల కంటే మరింత కష్టసాధ్యమైనదని, ఉపాధ్యాయుల అంకితభావాన్ని ఈ సందర్భంగా ప్రశంసించారు. అదేవిధంగా, పాఠశాల కరస్పాండెంట్ కుమార్తె యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌లో ఆల్ ఇండియా 112వ ర్యాంక్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. సన్‌రేస్ హై స్కూల్‌లో చదువుతున్న ప్రతి విద్యార్థి కూడా భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్ లేదా ఇతర ఉన్నత స్థాయిలను సాధించాలని, తిరిగి తమ పాఠశాల కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రావాలని ఆమె ఆకాంక్షించారు.

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యూకేజీ విద్యార్థులందరికీ ఆమె హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమం తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.



## ఆడబిడ్డలకు వరం 'కళ్యాణలక్ష్మి'

*మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు*

**దశ, హైదరాబాద్ :** ఆడబిడ్డల పెళ్లి ఆ కుటుంబానికి ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తూ ఆర్థికంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటోందని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు అన్నారు. మంగళవారం అంబర్ పేట నియోజకవర్గంలో 400 మంది లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్ లను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, కాంగ్రెస్ నేతలు రోహిన్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్ లతో కలిసి ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాల కింద ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేత, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు మాట్లాడుతూ.... ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాల్లో కళ్యాణ లక్ష్మీతో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగు నింపుతుందని అన్నారు. అన్ని రంగాల్లో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న పేదల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆహర్నిశలు పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవితక్క నూతన రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా 'మోటార్ సైకిల్' ర్యాలి



**దశ, ఇబ్రహీం పట్నం :** తెలంగాణ ఉద్యమ గళం, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈనెల 25న మేడ్చల్ వేదికగా ప్రకటించబోతున్న నూతన రాజకీయ పార్టీకి మద్దతుగా రంగారెడ్డి జిల్లాలో రాజకీయ చైతన్యం వెల్లువెత్తింది. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా కవితక్క తీసుకోబోయే చారిత్రాత్మక నిర్ణయానికి సంఘీభావం తెలుపుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భారీ బహిరంగ బైక్ ర్యాలీని నిర్వహించారు. మంచిరెడ్డి విజయ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మాల్ గ్రామం నుండి సాగర్ హైవే మీదుగా నియోజకవర్గ కేంద్రం వరకు జరిగిన ఈ ప్రదర్శనలో యువకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ అమరుల కలలే బాటగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవితక్క పాత్ర చిరస్మరణీయం అన్నారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి,, జిల్లా యువజన విభాగం నాయకుడు కర్నాటి చంద్రకాంత్ సంయుక్తంగా మాట్లాడుతూ "ఈనెల 25న మేడ్చల్ వేదికగా జరగబోయే చారిత్రాత్మక మహాసభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యువకులు, మహిళలు, మేధావులు మరియు రైతాంగం వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలి." ఈ ర్యాలీలో కంబాలపల్లి చెన్నకిషన్ రెడ్డి, బట్టు దినేష్ రడ్డి, ఎన్ నవీన్, బి. ప్రవీణ్ రెడ్డి రాయకంటి జగన్, తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ యువకుడి సత్తా...

❖ *రాష్ట్ర స్థాయిలో జూనియర్ స్ట్రాంగ్ మెన్ టైటిల్.*
❖ *పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన మానుక భరత్ యాదవ్*

**దశ, శంషాబాద్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సనత్‌నగర్‌లో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2026 పోటీలలో శంషాబాద్‌కు చెందిన యువకుడు మానుక భరత్ యాదవ్ సత్తా చాటాడు. తెలంగాణ రాష్ట్ర సబ్‌జూనియర్స్ (బాలురు, బాలికలు), మాస్టర్స్ (పురుషులు, మహిళలు) విభాగాల్లో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలు అట్టహాసంగా నిర్వహించగా, ఇందులో పాల్గొన్న భరత్ యాదవ్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని యాదవ్ ఫిట్నెస్ జోన్ అండ్ జిమ్‌కు చెందిన మానుక భరత్ యాదవ్ 74 కేజీల విభాగంలో పవర్ లిఫ్టింగ్ చేసి బంగారు పతకం సాధించడమే కాకుండా "జూనియర్ స్ట్రాంగ్ మెన్ ఆఫ్ తెలంగాణ" బిరుదును కూడా కైవసం చేసుకున్నాడు. ఇదే పోటీల్లో జి. భరత్ 93 కేజీల విభాగంలో బంగారు పతకం, నవరత్న కాలియా 105 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు. బి. బద్రీనాథ్ 66 కేజీల విభాగంలో రజత పతకం గెలుచుకోగా, భార్గవ్ రాజ్ 66 కేజీల విభాగంలో కాంస్య పతకం, కె. వివేక్ 59 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా యాదవ్ ఫిట్నెస్ జోన్ అండ్ జిమ్ కోచ్ లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూ మానుక భరత్ యాదవ్ రాష్ట్ర స్థాయిలో జూనియర్ స్ట్రాంగ్ మెన్ టైటిల్ సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. అలాగే మరో ఐదుగురిలో ఇద్దరు బంగారు, ఒకరు రజత, ఇద్దరు కాంస్య పతకాలు సాధించడం శంషాబాద్‌కు మరింత ప్రతిష్ట తీసుకువచ్చిందని పేర్కొన్నారు. విజేతలందరికీ అభినందనలు తెలియజేశారు.

## మీ పిల్లల భవిష్యత్తుకు మాది భరోసా

**దశ నేరేడుచర్ల న్యూస్:** పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం నేరేడుచర్ల పట్టణ పరిధి ఆవాస ప్రాంతాల్లో బడిబాట ర్యాలీ, కరపత్రాలు అందిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నేరేడుచర్ల పురపాలిక చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి మరియు కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్, యారవ లక్ష్మి తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన మరియు విలువలతో కూడినవిద్య అందుతుందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకోసం ప్రోత్సాకంగా ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల సదుపాయాలను సైతం సద్వినియోగపరుచుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించవలసిందిగా తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పోటీ పరీక్షలపై దృష్టి సారించాలి
- ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు
- సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**దశ, ఖమ్మం:** ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థు లను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, కష్టపడి పని చేస్తే ఎంతటి విజయమైనా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తన చిన్నతనంలో తనకు ప్రత్యేకమైన కలలు లేదా ఆత్మవిశ్వాసం లేవని, అయితే ఇంటర్ ఫలితాలు తనలో నమ్మకాన్ని పెంచాయని తెలిపారు.

కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమనే విశ్వాసం అప్పుడు కలిగిందని చెప్పారు. ప్రస్తుతం మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిలో ప్రతిభ, మేధస్సు ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటితోనే ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, మంచి కళాశాలలో సీటు పొందేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని తెలిపారు. కష్టపడి పనిచేస్తూ, మనపై మనం నమ్మకం ఉంచితే ఏ లక్ష్యమైనా సాధ్యమని పేర్కొన్నారు. ఒకసారి విజయం సాధించిన తరువాత అక్కడే ఆగిపోకుండా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, ప్రతి నెల ఒక కొత్త పుస్తకం చదివే లక్ష్యాన్ని పెట్టుకోవాలని సూచించారు. చదివిన విషయాలను రాసుకునే అలవాటు పెంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థులను తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలని ప్రోత్సహించారు. ప్రతి విద్యార్థిని వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని, వాటి సాధనకు అవసరమైన మార్గదర్శకత్వం అందించారు. కొంతమంది విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలను చూసి కృషి చేసి మంచి ఫలితాలు సాధించామని చెప్పడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.


ఇకపై విద్యార్థులు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని, ఆ పరీక్షలలో మూడు గంటల సమయం ఎంతో కీలకమని, ముందుగానే సమగ్రంగా సిద్ధం కావాలని సూచించారు. మనకంటే ఎక్కువ కష్టాలు ఎదుర్కొనే వారు ఎంతో మంది ఉన్నారని గుర్తుంచుకుని ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ* కాలేజీల్లో నిర్వహించిన ప్రత్యేక తరగతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంలో ఎంతో సహాయ పడ్డాయని తెలిపారు. ఆ తరగతుల వల్లే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించ గలిగామని పేర్కొన్నారు. అలాగే, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, లెక్చరర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రభుత్వ విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కే.రవిబాబు, కెజిబివి, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ఆర్జేసీ, స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్, అంబేద్కర్ కళాశాల, మోడల్ కాలేజీ ఎస్ఓలు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో యధేచ్ఛగా తరగతులు నడుపుతున్న కార్పొరేట్ కళాశాలలు ..



**దశ ఓయూ :** ఇంటర్మీడియట్ కళాశాలలకు ఇంటర్ బోర్డు వేసవి సెలవులు ప్రకటించిన హైదరాబాద్ నగరంలో కొన్ని కార్పొరేట్ కళాశాలలు యదేచ్ఛగా తరగతులు నడుపుతున్నారు . టాలెంట్ టెస్టుల, పేరు మీద బ్రిడ్జ్ కోర్సుల పేరు మీద విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మొదటి సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులకు కనీసం సెలవులు ఇవ్వకుండా రెండోవ సంవత్సరం తరగతులను ప్రారంభించి ఇపుడే 50% ఫీజులు తల్లి తండ్రుల దగ్గర నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు .విడ్డూరం ఏంటంటే పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులకు కనీసం ఇంటికి వెళ్లకుండా నేరుగా ఇంటర్ కళాశాలలో జాయిన్ చేసుకొని ఇంటర్ పాఠాలు బోధిస్తున్నారు .అడ్మిషన్ నోటిఫికేషన్ రాకముందే అడ్మిషన్స్ తీసుకుంటున్న ఇంటర్ బోర్డు అధికారులకి , క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న DIEO లకు కనీసం చలనం లేదు .దీనిని ABVP తీవ్రంగా ఖండిస్తుంది .వెంటనే నిబంధనలకు విరుద్ధంగా నోటిఫికేషన్ రాకముందే అడ్మిషన్లు తీసుకుంటున్న కళాశాల పైన అదే విధంగా వేసవి తరగతులు నడుపుతున్న కళాశాల పైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేశారు.

# కంది తిరపతిరెడ్డి సేవలు మరువలేనివి



- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**దశ, పినపాక:** ఉపాధ్యాయ వృత్తిలో కంది తిరపతిరెడ్డి సేవలు మరువలేనివని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఏడూళ్లబయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి పదవి విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అయన పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతమైన పినపాక మండలంలో ఉపాధ్యాయ వృత్తిలో పలు పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పారని అన్నారు. అనంతరం కంది తిరపతిరెడ్డికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, ఐఆర్ఎస్ అధికారి కంది ప్రవీణ్ రెడ్డి, పీఆర్టీయూ నాయకులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపాడులో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ

- కస్తూర్బా పాఠశాల.. ఒడ్లు కొనుగోలు సమస్యలపై సూచనలు!
- కస్తూర్బా పాఠశాలలో తరగతులు, వంటల పరిశీలన
- మార్కెట్ యార్డ్‌లో రైతుల సమస్యలు తెలుసుకున్న కలెక్టర్
- ఒడ్లు కొనుగోలు మెరుగులు!టోకన్లు, చెల్లింపులు, సౌకర్యాలపై ఆదేశాలు



**దశ, బూర్గంపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండల కేంద్రంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు సమగ్రంగా పరిశీలించారు. విద్య, వ్యవసాయ రంగాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని, తక్షణ పరిష్కారాలకు సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీలు మండల ప్రజల్లో భారీ ఆనందాన్ని, అధికారుల్లో బాధ్యతాభావాన్ని కలిగించాయి.

## కస్తూర్బా గాంధీ పాఠశాల తనిఖీ

కస్తూర్బా గాంధీ పాఠశాలలో కలెక్టర్ అంకిత్ తరగతి గదులు, లైబ్రరీ, గదులు, డిజిటల్ క్లాస్ రూమ్ సౌకర్యాలు, ఆట స్థలాలను వివరంగా పరిశీలించారు. విద్యార్థులు ఏమి చదువుతున్నారు, ఉపాధ్యాయులు ఎలాంటి బోధనా పద్ధతులు అనుసరిస్తున్నారు, పాఠశాలలో రోజువారీ కార్యక్రమాలు ఎలా సాగుతున్నాయి అనే అంశాలపై లోతుగా ప్రశ్నించారు. మధ్యాహ్నం వంటలను పరిశీలించి, ఆహార నాణ్యత, పోషకాహార మొత్తం, వంటగది స్వచ్ఛత, నీటి సౌకర్యాలు గురించి అధికారులతో విస్తృత చర్చ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్టాఫ్ సభ్యులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. పాఠశాల మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి, డ్రాప్‌ఔట్ రేటు తగ్గించాలి, డిజిటల్ లెర్నింగ్‌ను ప్రోత్సహించాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీ పాఠశాల పరిపాలనలో కొత్త దిశను చూపింది. భవిష్యత్తు కార్యక్రమాలకు ఇది మార్గదర్శకంగా ఉంటుందని అధికారులు నమ్ముతూన్నారు.

## మార్కెట్ యార్డ్ & ఒడ్లు కొనుగోలు తనిఖీ

బూర్గంపహడ్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో కలెక్టర్ రైతులతో, కొనుగోలుదారులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రధానంగా ఒడ్లు కొనుగోలు ప్రక్రియలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టి పెట్టారు. టోకన్లు సరిగ్గా జారీ కాకపోవడం, వెయింటింగ్ పీరియడ్ 23 రోజుల పాటు ఎక్కువగా ఉండటం, కొనుగోలు రేట్ల చెల్లింపులు వారాల తరబడి జరగటం, బ్యాగింగ్ మెటీరియల్, కాట మెటీరియల్స్ సరిగా అందకపోవడం వంటి సమస్యలు రైతులు వ్యక్తం చేశారు. దూరప్రాంతాల నుంచి ఒడ్లు తీసుకువచ్చే రైతులకు రవాణా సౌకర్యాలు, నీటి, ఆహార సౌకర్యాలు లేకపోవడం, మార్కెట్ స్వచ్ఛత లోపం వంటివి కూడా చెప్పారు. కలెక్టర్ ఈ సమస్యలకు తక్షణ పరిష్కారాలు కోరుతూ, మార్కెట్ కమిటీ అధికారులకు డిజిటల్ టోకన్ వ్యవస్థను మెరుగుపరచాలి, చెల్లింపులు 48 గంటల్లోపు ఇవ్వాలి, బ్యాగింగ్ మెటీరియల్ ఉచితంగా అందించాలని ఆదేశించారు. మార్కెట్ యార్డ్ స్వచ్ఛత, నీటి సరఫరా, పార్కింగ్, ఆవరణలు మెరుగుపరచాలని సూచించారు. రైతుల సమస్యలు పరిష్కరించడం ద్వారా వారికి మరింత ఆశాకిరణాలు, ఆత్మవిశ్వాసం కలిగించారు. ఈ తనిఖీ వ్యవసాయ రంగంలో పారదర్శకతను పెంచుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్ అంకిత్ వెంట తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, మార్కెట్ కమిటీ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు. వీరంతా కలెక్టర్ సూచనలను త్వరగా అమలు చేసి, రిపోర్ట్ సమర్పించాలని సూచన ఇచ్చారు. ప్రజలు, రైతులు జిల్లా పరిపాలనపై మరింత నమ్మకం కలిగారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

- మల్లూరు, మంగపేటలో వినతుల వెల్లువ
- మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర మంత్రి సీతక్క



**దశ, మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. మంగళవారం మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని స్వయంభూ శ్రీ హేమచల లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని మంత్రి సీతక్క దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు దేవస్థానం ఈఓ, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, ఆలయ అర్చకులు స్వామివారి చరిత్ర, విశిష్టతను వివరించారు. అనంతరం ఆమెకు తీర్థప్రసాదాలు, స్వామివారి వస్త్రాలు అందజేశారు. తదుపరి మల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మల్లూరు, చుంచుపల్లి, పురేడుపల్లి, శనగకుంట, నర్సింహసాగర్ గ్రామాల ప్రజలతో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం'లో భాగంగా నిర్వహించిన ఈ దర్బార్‌లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆమె స్వీకరించారు. అదేవిధంగా బోర్ నర్సాపూర్ గ్రామంలో రైతుల సమస్యల పరిష్కారానికి రూ.2 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.తదుపరి మంగపేట, బోర్ నర్సాపురం, కోమటిపల్లి, లక్ష్మిపురం గ్రామాల ప్రజలతో మంగపేట సొసైటీ కార్యాలయం వెనుక ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో పాల్గొని అర్జీలను స్వీకరించారు. అనంతరం శాంతినగర్ గ్రామంలో ఆదివాసీలతో కలిసి భోజనం చేసిన మంత్రి, మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్, డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, డీపీవో వెంకయ్య, ఎంఆర్వో తోట రవీందర్, ఎంపీడీవో బద్రునాయక్, ఎస్ఐ టీవీఆర్ సూరి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కాలనీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి


- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**దశ, హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతా రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్,గ్రీనరీ, త్రాగునీరు,పైలాన్ స్తూపం స్థలాన్ని పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని స్పష్టం చేశారు. అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు హౌసింగ్ పీడీ సిద్ధార్థ,హార్టికల్చర్ పిడి నాగయ్య, తహసిల్దార్ కవిత, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- కోటిలింగాలలో మంత్రి లక్ష్మణ్ కుమార్
- పెద్దపల్లి ఎంపీ వంశీ , మద్దుల గోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు



**దశ, వెల్గటూర్:** కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. కోటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించినట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం, కోటిలింగాలలో సోమవారం శ్రీ కోటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివపార్వతుల కళ్యాణానికి మంత్రి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ,ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో మంత్రికి , ఎంపీకి మద్దులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్, ఎంపీ వంశీ కృష్ణ, మద్దుల గోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.